GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : మంగళవారం- జనవరి 02-2024 పేజీలు : 3

ఖమ్మం పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

కీ.శే. బాదవత్ మోతీలాల్ గారు కీ.శే. బాదవత్ సరిత గారు

కుమారులు : జితేంద్రకుమార్, జయంత్‌కుమార్ , రవితేజ
ఖమ్మం.

'ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు

- సిడ్నీ, ఆక్లాండ్‌లో ముందుగా.

టీ మీడియా, జనవరి 1,న్యూఢిల్లీ :
2024 నూతన సంవత్సర వేడుకలు ప్రపంచవ్యాప్తంగా హెూరెత్తాయి. సిడ్నీ, ఆక్లాండ్ నగరాల్లో ఈ వేడుకలు ముందుగా ప్రారంభమయ్యాయి. సిడ్నీ హార్బర్, ఆక్లాండ్‌లోని స్కై టవర్ వద్ద అద్భుతమైన బాణసంచా ప్రదర్శనలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. సిడ్నీ హార్బర్ వంతెనపై సుమారు 12 నిమిషాలపాటు టన్నుల కొద్దీ బాణసంచా కాల్చారు. ఈ వేడుకను చూడ్డానికి ఇతర దేశాల నుంచి కూడా పర్యాటకులు వచ్చారు. ఆక్లాండ్‌లోని 328 మీటర్ల ఎత్తయిన కమ్యూనికేషన్స్ అండ్ అబ్జర్వేషన్ టవర్‌పై కాల్చిన బాణాసంచా నగరం మొత్తాన్ని వెలుగులతో నింపింది. వాటికన్ సిటీలో నూతన సంవత్సర వేడుకల ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 2023ను యుద్ధ బాధల సంవత్సరంగా పోప్ ఫ్రాన్సిస్ గుర్తు చేసుకున్నారు. సెయింట్ పీటర్స్ స్క్వేర్‌కు ముందున్న

మిగతా 3 లో

రాష్ట్రపతి , ప్రధానిల నూతన సంవత్సర శుభాకాంక్షలు

టి మీడియా, జనవరి, 1,ఢిల్లీ:
నూతన సంవత్సరం-2024 సందర్భంగా %తా%. దేశ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2024 అందరికీ సంతోషాన్ని, శాంతిని, శ్రేయస్సును అందించాలని కోరుకుంటున్నాను. సమ్మిళిత, స్థిరమైన, అభివృద్ధికి దోహదపడే కొత్త నిబద్ధతతో నూతన సంవత్సరాన్ని స్వాగతిద్దాం " అని ఆమె 'ఎక్స్'లో ట్వీట్ చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడి కూడా దేశప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు మైక్రో-బ్లాగింగ్ సైట్ 'ఎక్స్' లో ట్వీట్ చేశారు. " ప్రతి ఒక్కరికీ 2024 అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఈ సంవత్సరం అందరికీ శ్రేయస్సు, శాంతి, మెరుగైన ఆరోగ్యం సమకూరాలని కోరుకుంటున్నాను " అని పేర్కొన్నారు

పార్టీ కోసం పని చేసినవారికే

నామినేటెడ్ పదవులు

-మెట్రో , ఫార్మాసిటీని రద్దు లేదు

-పాతబస్తీ మీదుగా ఎయిర్‌పోర్ట్‌కి మెట్రో

-మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

టీ మీడియా, జనవరి 1,హైదరాబాద్:
మెట్రో , ఫార్మాసిటీని కానీ రద్దు చెయ్యడం లేదు.. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వాటిని స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మియాపూర్ నుంచి ఆర్సీపురం వరకూ మెట్రోను విస్తరించడంతోపాటు.. గతంలో ప్రతిపాదించినట్లుగా రాయదుర్గం నుంచి కాకుండా పాతబస్తీ మీదుగా ఎయిర్‌పోర్ట్‌కి మెట్రోను తీసుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్ట్రీమ్ లైన్ చేస్తున్నామని, ఎయిర్పోర్టుకి ముందు ప్రభుత్వం ప్రతిపాదించిన రూట్లతో పోలిస్తే దూరం తగ్గిస్తామన్నారు. బి హెచ్ ఇ ఎల్ నుంచి ఎయిర్పోర్ట్ వరకు 32 కిలోమీటర్లు వస్తుంది.. ఎంజిబిఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్పోర్టు వరకు మెట్రో ఉంటుందన్నారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఓఎస్ హాస్పిటల్ మీదుగా చాంద్రాయణ గుట్ట వద్ద ఎయిర్పోర్టుకి వెళ్లే మెట్రో లైన్ కి లింక్ చేస్తామన్నారు. మియాపూర్ నుంచి అవసరమైతే రామచంద్రపురం వరకు మెట్రో పొడిగిస్తామంటూ రేవంత్ పేర్కొన్నారు.అవసరమైతే మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోని ఫైనాన్సిల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తామన్నారు. గచ్చిబౌలి ఏరియా నుంచి ఎయిర్పోర్టుకి మెట్రో వెళ్లేవారు దాదాపు ఉండరన్నారు. తాము కొత్తగా ప్రతిపాదిస్తున్న మెట్రో లైన్స్ ముందు ప్రభుత్వం ప్రతిపాదించిన మొత్తం కంటే తక్కువ అవుతుందన్నారు. ఫార్మాసిటీని అంచలంచలుగా రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రత్యేకంగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామన్నారు. జీరో కాలుష్యంతో ఈ క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడి పరిశ్రమల్లో పనిచేసే వాళ్ళకి గృహనిర్మాణం కూడా ఉంటుందన్నారు. అక్కడి వాళ్ళు ఎవ్వరు కూడా హైదరాబాద్ వరకు రాకుండా అన్ని ఏర్పాట్లు ఉండేట్లు క్లస్టర్లు ఉంటాయన్నారు.గతంలోని సీఎం క్యాంపు కార్యాలయాన్ని స్టేట్ గెస్ట్ హౌస్ గా మారుస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. యువతకు అవసరమైన స్కిల్స్ పెంచేందుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు కలిగిన. ప్రముఖ పేరున్న పారిశ్రామిక వేత్తల ద్వారా ఈ స్కిల్స్ పై శిక్షణ ఉంటుందన్నారు. సాధారణ డిగ్రీలకు ఉండే అర్హతలన్నీ ఉంటాయని.. స్కిల్స్ అదనంగా ఉంటాయని వివరించారు. అక్కడ నుంచి బయటకి వెళ్ళేవాళ్ళకి క్యాంపస్ లోనే ఎంపిక ఉంటుందన్నారు.ఇప్పటికే అధికారాన్ని వికేంద్రీకరించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులను ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగించామన్నారు. 100 బెడ్స్ ఆస్పత్రి ఉన్న చోట నర్సింగ్ కళాశాల ఉంటుందన్నారు. విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ఇప్పిస్తామన్నారు. ఆయా దేశాలకు అవసరమైన మాన్ పవర్ ను ప్రభుత్వం ద్వారా అందిస్తామన్నారు. ఇందువల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామన్నారు. మన దగ్గర పెద్ద సంఖ్యలో యువత ఉందని.. వారికి ఆసక్తి కలిగిన విభాగాల్లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. చాలా మంది సీనియర్ అధికారులు ప్రావీణ్యం కలిగిన వారికి శిక్షణ ఇప్పించే అవకాశం ఉందన్నారు.3వ తేదీన

పీసీసీ విస్తృతస్థాయి సమావేశం ఉందని.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పదవులు ఇస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారితో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామన్నారు. తనకు దగ్గరనో.. లేదా భందువులనో పదవులు ఇచ్చేది ఉండదన్నారు. తాను ఏది చేసినా విస్తృతస్థాయి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పదవులు భర్తీ చేస్తామన్నారు. పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు ఇస్తామని.. ప్రెస్ అకాడమీ చైర్మన్ భర్తీ చేసిన తర్వాత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ కమిషనరేట్ల కమిషనర్లను నియమించామని.. వారికి అవసరమైన మాన్ పవర్ ను వాళ్ళే పిక్ చేసుకుంటారన్నారు. శాఖలకు ప్రతిభ కలిగిన అధిపతులను నియమించడం వరకు తాను చూస్తానన్నారు.

నూతన ఏడాది ఇస్రో విజయోత్సాహం

-పీఎస్ఎల్వీ -సీ58 ప్రయోగం విజయవంతం

టి మీడియా, జనవరి, 1నెల్లూరు
చంద్రయాన్-3, ఆదిత్య %--% ఎల్1 ప్రతిష్టాత్మక మిషన్లను విజయవంతంగా ప్రయోగించిన 2023 ఏడాదిని ఘనంగా ముగించిన భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) కొత్త ఏడాది 2024 సంవత్సరం తొలిరోజు పీఎస్ఎల్వీ -సీ58 ప్రయోగాన్ని చేపట్టింది. పీఎస్ఎల్వీ -సీ58 రాకెట్ ద్వారా ఎక్స్-రే పొలారిమీటర్ ఉపగ్రహంను (ఎక్స్‌పోశాట్) ప్రయోగించింది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఉదయం 9.10 గంటలకు పీఎస్ఎల్వీ -సీ58 నింగిలోకి దూసుకెళ్లింది. ఆదివారం ఉదయం 8.10గంటలకు ప్రారంభమైన 25 గంటల కౌంట్ డౌన్ అనంతరం షార్ లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ రాకెట్ నింగిలోకి ఎగిరింది. నింగిలోకి దూసుకెళ్లిన 21 నిమిషాలకు ఎక్స్ పోశాట్ నిర్ణీత కక్ష్యలోకి చేరుకుంది. దీంతో 2024 సంవత్సరాన్ని ఇస్రో విజయంతో ప్రారంభించింది. పీఎస్ఎల్వీ రాకెట్ సిరీస్ లో ఈ ప్రయోగం 60వది కావటం విశేషం.పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ ద్వారా మన దేశానికి చెందిన 480 కిలోల బరువుగల ఎక్స్‌పోశాట్ ను అంతరిక్షంలోకి పంపారు. ప్రయోగం తరువాత 21 నిమిషాలకు ఎక్స్‌పోశాట్ నిర్ణీత కక్ష్యలోకి చేరుకుంది. ఎక్స్‌పోశాట్ ఉపగ్రహం జీవితకాలం ఐదేళ్లు. ఎక్స్ పోశాట్ భారతదేశం అంతరిక్ష ఆధారిత ఎక్స్-రే. ఖగోళ శాస్త్రంలో సంచలనాత్మక పురోగతికి ఇది నాందికానుంది. కృష్ణబిలాలను అర్థం చేసుకోవడం ఈ మిషన్ ప్రధాన ఉద్దేశం. ఎక్స్-రే ఫొటాన్లు, వాటి పొలరైజేషన్ పై అధ్యయనం ద్వారా కృష్ణ బిలాలు, న్యూట్రాన్ స్టార్ల దగ్గర రేడియేషన్ కు సంబంధించిన వివరాలను ఎక్స్ పోశాట్ బహిర్గతం చేయనుంది. అమెరికాకు చెందిన నాసా 2019లో చేపట్టిన ఇమేజింగ్ ఎక్స్-రే పొలారిమెట్రీ ఎక్స్‌ప్లోరర్ (ఐఎక్స్‌పీఈ) తరువాత మరో దేశం చేపడుతున్న పోలారిమెట్రీ మిషన్ ఇదే కావడం గమనార్హం.ప్రయోగం వియవంతం కావడంతో శాస్త్రవేత్తలను ఇస్రో చైర్మన్ సోమనాథ్ అభినందించారు. కొత్త ఏడాది కొత్త విజయాన్ని అందుకున్నాం, ఎక్స్ పోశాట్ ను కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోగాలు చేపడతామని చెప్పారు. మిషన్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. సైన్స్ రంగంలో మహిళాసాధికారతను ప్రదర్శిస్తుందని అన్నారు.

ప్రభుత్వ స్థలాలకు దిక్కేది

టీ మీడియా, జనవరి 1, వనపర్తి బ్యూరో :
వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో చిరు వ్యాపారస్తులు జీవన ఉపాధి కొరకు మున్సిపల్ స్థలాన్ని ఉపయోగించుకుంటున్నారు. మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ 9 నెలల క్రిందట చిరు వ్యాపారస్తుల డబ్బాలను అక్కడి నుండి తొలగించి భయభ్రాంతులకు గురిచేయడం జరిగింది. ఇది జరిగిన కొన్ని రోజుల తర్వాత చిరు వ్యాపారస్తులు అందరూ కలిసి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ని కలవగా ఆ చిరు వ్యాపారస్తుల నుండి ఒక్కరొక్కరి దగ్గర 50వేల రూపాయలు తీసుకొని వారికి మున్సిపాలిటీ తరపునుండి రసీదు ఇవ్వకుండా తీసుకోవడం జరిగింది. చిరు వ్యాపారస్తులు ఎన్నిసార్లు కలిసిన అప్పుడు ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తున్నాడు. ఇలా 8 నెలల నుండి చిరు వ్యాపారస్తులు చైర్మన్ ని కలిసిన కాలయాపన చేస్తున్నాడు. అందులో భాగంగా ఆదివారం చైర్మన్ చిరు వ్యాపారస్తులను పిలిచి మీ డబ్బాలను మీరే వేసుకోండి అని పురమాయించాడు.ఈ విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్స్ అందరూ కలిసి రాజీవ్ గాంధీ చౌరస్తాలో ప్రభుత్వ స్థలాన్ని సందర్శించి ఎంక్వయిరీ చేయడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ చిరు వ్యాపారుల నుంచి 50 వేల రూపాయల చొప్పున దాదాపుగా ఆరు లక్షల రూపాయలు ముట్టినావని చిరు వ్యాపారస్తులు చెప్పడం జరిగింది ఒకవేళ చైర్మన్ గారు డబ్బులు తీసుకుంటే అట్టి డబ్బులు మున్సిపల్ ఆఫీసులో జమ చేయాలి.
వ్యాపారస్తులకు రసీదు ఇవ్వాలి నీవు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులకు తెలుపకుండా ఒక కాంట్రాక్టర్ ద్వారా పని స్టార్ట్ చేయడం జరిగింది ఇట్టి విషయంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ ద్వారా చైర్మన్ గట్టు యాదవ్ కి తెలియజేయడం మేమనగా మనము రాజుల కాలంలో ఉన్నామా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా మీరే డబ్బులు తీసుకొని మీరే ఖర్చు పెట్టడం ఎంతవరకు న్యాయం. వనపర్తి పట్టణ ప్రథమ పౌరుడవు ప్రభుత్వ స్థలం అనుకున్నావా నీ సొంత జాగీర్ అనుకున్నావా అలా చేయాలనుకుంటే నీ సొంత ప్రాపర్టీలో కట్టించి. ప్రజల ప్రాపర్టీని కాపాడు ప్రభుత్వ స్థలాన్ని జీవనోపాధి పొందుతున్న చిరు వ్యాపారస్తులకు మున్సిపాలిటీ నుండి శాశ్వత కాంప్లెక్స్ కట్టించి వారికి కేటాయించాలని వనపర్తి పట్టణ కాంగ్రెస్ కమిటీ మున్సిపల్ కౌన్సిలర్స్ డిమాండ్ చేస్తూ తీసుకున్న డబ్బు లో ఖర్చు కాని మిగతా డబ్బులు ఆ చిరు వ్యాపారస్తులకు తిరిగి చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ తరపు నుండి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ , మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, విభూది నారాయణ, లక్ష్మీ రవి యాదవ్, జయసుధ, మధు గౌడ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ , ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, అస్లాం, శశాంక్, లతీఫ్, కాజల్, ఆఫీస్ సమీర్ ,రవి సాగర్, బాలు టి తదితరులు పాల్గొన్నారు.

ఘోర ప్రమాదం : ఆరుగురు మృతి

టి మీడియా, జనవరి, 1,జార్ఖండ్ : నూతన సంవత్సరం రోజున జార?ండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఆరుగురు మృతి చెందారు. ఇద్దరు తీవ్రగాయాలపాలయ్యారు. జంషెడ్‌పూర్‌లోని బిస్తుపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అతి వేగంతో వెళుతున్న కారు మొదట స్తంభాన్ని, ఆ తర్వాత చెట్టును ఢీట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందారు. చెట్టును ఢీకొనడంతో కారు ముక్కలైపోయింది. తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. మృతులను హేమంత్ సింగ్, చోటూ యాదవ్, సూరజ్, మోను మహతో, ఆదిత్యపూర్ బాబాకుటి, తిట్టుగా పోలీసులు గుర్తించారు. కారులో ఎనిమిది మంది ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షులు మాట్లాడుతూ %తా% కారు అతివేగంగా వెళ్లిందని, డీసీ నివాసం సమీపంలో అదుపుతప్పి స్తంభాన్ని, ఆపై చెట్టును ఢీకొట్టిందని అన్నారు. అనంతరం అరుపులు వినిపించాయన్నారు. కారు బాగా ఇరుక్కుపోయిందని తెలిపారు. జనం పరుగులు తీశారు కానీ అప్పటికి ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారని చెప్పారు. స్థానికులు పోలీసుల సహాయంతో ముగ్గురిని బయటకు తీశారు. ఈ ఘటనపై గాయపడిన రవిశంకర్ తండ్రి సునీల్ ఝా మాట్లాడుతూ %తా% ఆదివారం రాత్రి వాళ్లంతా మీటింగ్ అయినట్లు తెలిపారు. ఉదయం స్నేహితులంతా సరదాగా బిస్తుపూర్‌కు వెళ్లి అక్కడి నుంచి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదానికి గురయ్యారని వివరించారు.

విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

-మద్యం సేవించకుండా ఆంక్షలు ఏమిటని ఆగ్రహం

టి మీడియా, జనవరి 1,హైదరాబాద్ :
దేశవ్యాప్తంగా న్యూ ఇయర్ సంబరాలు అంబరాన్నంటాయి. 2023 సంవత్సరానికి ప్రజలు వీడ్కోలు పలికి.. 2024 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. తెలుగు రాష్ట్రాల్లోనూ న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. యువతీ, యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు ప్రతీఒక్కరూ న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొని 2024 సంవత్సరానికి స్వాగతం పలికారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా డ్యాన్స్ లు, బైక్ ర్యాలీలు, కేక్ లు కట్ చేయడంతో పాటు టపాసులు పేల్చుతూ యువత సందడి చేశారు. కొందరు మద్యం మత్తులో మునిగిపోయారు. ఈ క్రమంలో మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారికి పోలీసులు గట్టి షాకిచ్చారు. హైదరాబాద్ లో భారీ సంఖ్యలో మద్యం బాబులపై పోలీసులు కేసు నమోదు చేశారుమాత్రం హైదరాబాద్ నగరం వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో మూడు కమిషనరేట్ల పరిధిలో 3,258 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు డ్రైవ్ చేసిన 1500 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. రాచకొండ పరిధిలో 517 మందిపై కేసులు పోలీసులు కేసులు నమోదు చేశారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరు మహిళలతో సహా 1239 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. 938 ద్విచక్ర వాహనాలు, 21 ఆటోలు, 275 కార్లు, 7 భారీ వాహనాలు స్వాధనీం చేసుకున్నారు.

అన్ని దారులు శ్రీ సిటీ వైపే

-మంత్రిలుతుమ్మల నాగేశ్వరరావుకోసం

టీ మీడియా, జనవరి 1,ఖమ్మం : నూతన సంవత్సరం రోజున ఉమ్మడి ఖమ్మం జిల్లా, నియోజకవర్గ ప్రజలతో గడపాలని ఆలోచనతో శ్రీ సిటీ లోని నివాసంలో అందుబాటులో ఉండటంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి తుమ్మల గారి అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఖమ్మం పట్టణ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, వివిధ శాఖల ప్రభుత్వ ఉన్నత అధికారుల తోపాటు దాదాపుగా పదివేల మంది తుమ్మల గారిని కొత్త సంవత్సరపు శుభాకాంక్షలు తెలిపినారు.

ఉదయం 8:00 గంటల నుండి సందర్శకుల తాకిడితో శ్రీ సిటీ ప్రాంతమంతా జన సమూహంగా మారింది. దాదాపు 6:00 గంటలు వారి నివాసంలో ఏర్పాటుచేసిన వేదికపై నిలబడి నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలుపుటకు వచ్చిన అధికారులను, ప్రజా ప్రతినిధులను, పార్టీ నాయకులను,ప్రజలను, అందరిని పేరుపేరునా ఆప్యాయంగా నవ్వుతూ పలకరించినారు. దాంతోపాటు పలువురు ప్రభుత్వ అధికారులు, సంఘాల నాయకులు తెచ్చిన కేకులు కట్ చేస్తూపలు శాఖల మరియు సంఘాల డైరీలు క్యాలెండర్లను ఆవిష్కరించారు..మరోవైపు పలు ప్రాంతాల నుండి వచ్చిన తుమ్మల గారి అభిమానులు, పార్టీ నాయకులు కార్యకర్తలను అందరికీ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా.తుమ్మల గారి తనయుడుయువజన కాంగ్రెస్ నాయకులుతుమ్మల యుగంధర్ సకల ఏర్పాట్లతోపాటు అందరికీ భోజనాలు ఏర్పాటు చేసివచ్చిన వారిని అందరిని ఆప్యాయంగా నవ్వుతూ పలకరిస్తూ నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలిపినారు.

పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

టీ మీడియా, జనవరి 1, జన్నారం:
పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం రోజున మండల కేంద్రానికి చెందిన జీ భూమయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు లక్షలలో చేరడంతో పేద కుటుంబం అవడంతో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ కింద రెండు లక్షల 50 వేలు మంజూరు చేయించి, భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఆర్థిక స్తోమత లేని పేదలకు వైద్యం చేయించడానికి ప్రభుత్వం ముందుంటుందని, ఎవరు ఆధైర్య పడొద్దన్నారు. 10లక్షల వరకు ఆరోగ్య శ్రీ పథకం కింద అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దని అన్నారు.

సియోన్ ప్రార్థన మందిరం లో నూతన సంవత్సర వేడుకలు

టీ మీడియా, జనవరి 1, అశ్వారావుపేట :
మండలం లోని మల్లాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో దిబ్బగూడెం గ్రామంలోనీ సియోను ప్రార్థనా మందిరంలో 2024 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చిలో అర్ధరాత్రి నుండి ప్రత్యేక దైవారాధన కార్యక్రమం దేవుని గీతాలు ఆలాపన పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాస్టర్ సీయోను కుమార్ మాట్లాడుతూ దేవుని యందు భక్తి శ్రద్ధలతో ఏసుక్రీస్తు ఆరాదించి ప్రార్థనలు, చేయాలని ఈ కొత్త సంవత్సరం కొత్త ఆశలు ఆశయాలు అవకాశాలు సరికొత్త ఆనందలతో మీ జీవితం నిండిపోవాలని అలాగే ప్రతివారు ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలని ప్రభు యందు ప్రేమ దయ కరుణ కలిగి ఉండాలని ప్రతివారు పొరుగు వారిని ప్రేమించాలని అన్నారు అనంతరం . నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరణ చేశారు మరియు న్యూ ఇయర్ కేక్ కట్ చేసుకొని నూతన సంవత్సర శుభాకాక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అల్లిగూడెం, రామన్నగూడెం, దిబ్బగూడెం, మరియు నాగుల గుంపు చెందిన విశ్వాసులు. సంఘ కాపరులు. సంఘస్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్లాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ నారం రాజశేఖర్ పాస్టర్ సీయోను కుమార్ , ప్రభుదాస్,సమీప కీర్తి బాబు కిషోర్,రమేష్, డేవిడ్ జైపాల్ క్రిస్టఫర్ సల్మాన్ రాజు సురేష్ షాలేమురాజ,నహిమియా సంఘ పెద్దలు గ్రామస్తులు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా చేయాలి

- వనపర్తి బిజెపి టౌన్ అధ్యక్షుడు బచ్చురాము

టీ మీడియా, జనవరి 1, వనపర్తి బ్యూరో :
వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా చేయాలని వనపర్తి బిజెపి టౌన్ అధ్యక్షుడు బచ్చురాము కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారికి ప్రతినిత్యం ధూప దీప నైవేద్యాలతో, కళ్యాణ మండపం, పార్కుతో పాటు భక్తులకు త్రాగునీటి వసతిని కల్పించాలి.వనపర్తి జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి తిరుమలయ్యగుట్ట మీదికి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి భారతీయ జనతా పార్టీ వనపర్తి టౌన్ అధ్యక్షుడు బచ్చు రాము నాయకత్వంలో సోమవారం రావడం జరిగింది. వచ్చిన వారి ఆశయం కోసం గతంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ను వారు గతంలో కలిశారు. తిరుమల నాథస్వామి యొక్క భక్తులు వేలాది లక్షలాదిమంది శ్రావణమాసంలో ఇక్కడ రావడం జరుగుతుంది. అదేవిధంగా మనం ముఖద్వారంలో ఆంజనేయ స్వామి గుడి ఉన్నది అక్కడ దర్శించుకున్న తర్వాత పైకి వచ్చే ముందర ఈ గుట్ట కింది భాగంలో మరి ఆంజనేయస్వామి ఉంటాడు. అక్కడ కోనేరు ఉంటది శ్రావణమాసంలో యాదవులు దాసంగాలు చేయడం జరుగుతోంది. అదేవిధంగా ఇక్కడ గ్రామాల నుంచి శ్రావణమాసంలో పెద్ద ఎత్తున భక్తులు రావడం జరుగుతోంది. కాబట్టి భారతీయ జనతా పార్టీ ఇక్కడ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని, అదే విధంగా పైన కళ్యాణమండపం ఏర్పాటు చేయాలని ప్రధాన సంకల్పతో ఇక్కడ శ్రావణమాసంలో కూడా చాలామంది భక్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతోంది. కాబట్టి ఈ పర్యాటక కేంద్రం వనపర్తి జిల్లాకు తలమానికంగా ఉంది తిరుమలయ్యగుట్టకు కావడానికి ప్రధాన కారణం భక్తుల కోరికలు ఏవైతే కోరుకుంటారో వారు మొక్కలు తప్పకుండా వారి కోరికలు నెరవేర్చే దేవుడు కనుక ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రం చేస్తే లక్షలాది మంది భక్తులు రావడం జరుగుతుంది. ప్రతినిత్యం దూప దీప నైవేద్యం అర్చనలు అభిషేకాలు జరిగే విధంగా ఎంతో ఇష్టమైన శ్రీవెంకటేశ్వర స్వామిని వేలాది మంది భక్తులు దర్శించుకునే విధంగా త్రాగునీటి వసతి కల్పించాలని వనపర్తి భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షుడు బచ్చు రాము కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు పీఎం రాము, పట్టణ ఉపాధ్యక్షుడు ఓం ప్రకాశా చారి, సీనియర్ నాయకులు బిజెపి బాలరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

టీ మీడియా, జనవరి1, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కార్యాలయం ముందు 2024 నూతన సంవత్సరం వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు ఒకరికి ఒకరు కేకు తినిపించుకొని వనపర్తి జిల్లా ప్రజలకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
వనపర్తి పట్టణానికి చెందిన బిజెపి పార్టీ నుండి బి కృష్ణ , కౌన్సిలర్ పరశురాం కాంగ్రెస్ పార్టీలోకి చేరిన తర్వాత మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వనపర్తి పట్టణ అధ్యక్షులు డి కిరణ్ కుమార్, అడ్వకేట్ వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, రాష్ట్ర మైనార్టీ నాయకులు కమ్మర్ మియా, అత్తర్ అనీష్, మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్ మియా, బి కృష్ణ, కౌన్సిలర్ పరుశురాం, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, భాస్కర్ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాగి అక్షయ్, యూత్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నరసింహ, నాగార్జున, నాగరాజ్, మెంటేపల్లి రాములు, గంధం చిట్టెమ్మ, మండల నాయకులు గోపాల్పేట్, మండల అధ్యక్షులు గణేష్ గౌడ్, గోపాల్పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, అబ్దుల్లా, వెంకటేష్, డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కల్సిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

టీ మీడియా, జనవరి 1,హైద్రాబాద్ :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి కలుసుకున్నారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా శాలువా పూల బోకేతో ముఖ్యమంత్రిని సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని పలకరించగానే ఆప్యాయంగా పలకరించారు. "అన్నా మనం మళ్ళీ కలుద్దాం" అంటూ ప్రతాప్ రెడ్డికి చెప్పారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం చెప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో రాష్ట్రంలో ప్రజలందరూ చల్లగా ఉండాలని ప్రభుత్వం ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించే క్రమంలో డైనమిక్ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుతో రాష్ట్రంలో ప్రజలు చాలా సంతోషంతో ఉన్నారని తమ ప్రభుత్వం వచ్చాక ఇది మొదటి నూతన సంవత్సరమనీ, వచ్చే ఐదేళ్లపాటు ప్రజా రంజక పాలనతో ముఖ్యమంత్రి అలరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కాశీనాథ్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు.

స్వామిని దర్శించుకున్న ట్రాన్స్ జెండర్ నిషా

టీ మీడియా, జనవరి 1,శబరిమల :
అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములు విధిగా శబరిమల ఆలయంలో అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకోవడం సాధారణమే. అయ్యప్ప స్వామి దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున స్వాములు శబరిమలకు తరలి వస్తుంటారు. దీంతో శబరిమల ఆలయంలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. శతాబ్దాల నుంచి 10 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న మహిళలు గుడిలోకి ప్రవేశించకూడదనే ఆచారం కొనసాగుతోంది. అయితే ఈసారి శబరిమల ఆలయంలో ఆదివారం సంచలనం చోటు చేసుకుంది. ఆ సంచలనం ఏమిటో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.కేరళ రాష్ట్రంలోని శబరిమల గిరుల్లో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమల. ఇక్కడ కొలువైన దేవుడు.. అయ్యప్పను హిందువులు హరిహరసుతుడిగా భావించి పూజిస్తారు. కోరుకున్న కోరికలు నెరవేరుతాయని స్వాముల విశ్వాసం. ప్రతి ఏటా నవంబర్ మాసంలో అయ్యప్ప దీక్ష మాలను ధరించి సంక్రాంతి సమయంలో శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారు. అయ్యప్పను "ఆ జన్మ బ్రహ్మచారిగా" పేర్కొంటూ, శతాబ్దాల నుంచి 10 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న రుతుచక్రం కొనసాగే మహిళలు గుడిలోకి అడుగు పెట్టకూడదనే ఆచారం కొనసాగుతోంది. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశం పై 2019లో పెద్ద రచ్చే జరిగింది. ఈ వివాదం అటు ఉంచితే తాజాగా శబరిమల ఆలయంలో సంచలనం చోటుచేసుకుంది. కేరళ చరిత్రలో ఓ ట్రాన్స్ జెండర్ తొలిసారి శబరిమల అయ్యప్పను దర్శించుకున్నారు.నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి దేవాలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ప్రతి అమావాస్య రోజున దేశం నలుమూలల నుంచి వేలాదిమంది భక్తులు ఇక్కడి స్వామి వారిని దర్శించుకుంటారు. వార్షిక బ్రహోత్సవాలు, ప్రతి అమావాస్యకు చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి దేవాలయ పూజల్లో జోగినిగా ట్రాన్‌జెండర్ నిషా క్రాంతి పాల్గొంటారు. ట్రాన్స్ జెండర్ జోగిని నిషా క్రాంతి ఆదివారం ప్రఖ్యాత శబరిమల అయ్యప్ప ఆలయంలో స్వామివారిని దర్శించుకుంది. ట్రాన్స్ జెండర్ ఐడీ ఆధారంగా ఆమెకు కేరళ ప్రభుత్వం దర్శనానికి అనుమతిచ్చింది. దీంతో శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ చరిత్రలో తొలిసారిగా ఓ ట్రాన్స్ జెండర్ దర్శించుకున్న ఘటన చోటు చేసుకుంది.

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి స్వాగతం

టీ మీడియా, జనవరి 1, వనపర్తి బ్యూరో :

వనపర్తి భగత్ సింగ్ నగర్లోని సిపిఎం పార్టీ ఆఫీస్ దగ్గర వనపర్తి ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రజానాట్యమండలి వనపర్తి జిల్లా కమిటీ అధ్యక్షులు నందిమల్ల రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్న కార్యక్రమంలో వనపర్తి గద్దర్ ప్రజా గాయకుడు రాజా రామ్ ప్రకాష్,ఎస్సీ మానిటరింగ్ సభ్యుడు గంధం నాగరాజు, టీచర్ బాలు మియా, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల ,నందిమల్ల నాగరాజు డప్పు కళాకారుడు,ప్రజానాట్యమండలి డప్పు కళాకారుడు గాయకుడు మద్దిలేటి, %ంటఱ% జిల్లా కార్యదర్శి, గంధం కళ్యాణ్, వివిధ రకాల పాటలు పాడుతూ ప్రజలను ఆలోచింపజేసే విధంగా, మేల్కొనే విధంగా , అర్థవంతమైన పాటలు పాడి ప్రజలను ఉత్తేజితులను చేశారు. అంతేకాకుండా భగత్ సింగ్ నగర్ ఏరియా బాల బాలికలు పాల్గొని పాటలు పాడారు సంతోషపడ్డారు. అందరినీ ఆలోచింప చేశారు. ప్రజానాట్యమండలి ప్రజల కలల కోసం పనిచేస్తూ ఆటపాటలను ప్రజలతో చైతన్యం చేస్తూ ఈ సమాజంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్ అంటే చికెన్ , మటన్ తింటూ మందులు తాగుతూ పబ్బులలో గంతులు వేస్తూ ఆడటం కాదు ప్రేమానురాగాలకు దూరమైపోకుండా కుటుంబ సభ్యులతో కలిసి ఉండడం కి కలిసి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు అన్నారు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాయకులకు డప్పు కళాకారులు చిన్నారులు వార్డు ప్రజలు అందరు కలిసి 2023 గుడ్ బై2024 కు స్వాగతం తెలియజేశారు. భగత్ సింగ్ నగర్ ఏరియా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

భారీగా గంజాయి పట్టివేత

టీ మీడియా, జనవరి 1,కొత్తగూడెం:

ఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్తగూడెం ఎస్సీ వినీత్, ఇల్లందు డిఎస్పి రమణమూర్తి, టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, వివరాలు వెల్లడిస్తూ టేకులపల్లి పోలీస్ స్టేషన్ టేకులపల్లి ఎస్ఐ గన్ రెడ్డి రమణారెడ్డి వాహనా తనిఖీలు నిర్వహిస్తుండగా విశ్వసనీయ సమాచారం ప్రకారం గత నెల 28వ తారీఖున ఉదయం 10 గంటల సమయంలో కేఏ 38 ఏ 3677 టాటా ఇంట్రా ట్రాలీ వాహనంలో గంజాయి తరలిస్తున్నారు. టేకులపల్లి సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్నారని విషయం తెలుసుకున్న గంజాయి తరలిస్తున్న వాహనం టేకులపల్లి పెట్రోల్ బంక్ వెనుకవైపు వదిలేసి పారిపోయారు. స్థానికులు గమనించి అనుమానాస్పదంగా ఉన్న వాహనాన్ని టేకులపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వగా టేకులపల్లి ఎస్సై రమణారెడ్డి తన సిబ్బందితో వాహనాన్ని తనిఖీ చేయగా మూడు బీరువాలు కనపడ్డాయి. గ్యాస్ కట్టర్ ద్వారా బీరువాలు తెరిచి చూడగా ఒక బీరువా ఖాళీగా ఉండగా రెండు బీరువాల్లో గంజాయిని గుర్తించారు. గంజాయిని దాచిపెట్టి రెండు బీరువాలు పైకి చూడడానికి ఖాళీగా కనిపించాయి. పోలీసులను బీరువా వెనుక భాగంలో గమనించగా 120 కేజీల గంజాయి సుమారు గంజాయి విలువ 30 లక్షలు గా ఉంటుందని తెలిపారు పోలీసులు.

నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

టీ మీడియా, జనవరి 1,పాలేరు:

నియోజకవర్గంలోని ప్రజాపాలన సభలకు హాజరు
ఖమ్మం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో సోమవారం పర్యటిస్తారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 08:30గంటలకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంలో, ఉదయం 09:45 గంటలకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. ఉదయం 11 గంటలకు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో మార్కెట్ యార్డు, జేఎన్టీయూ కళాశాల స్థలాలను పరిశీలిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 12:30 గంటల నుంచి ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. తిరిగి మధ్యాహ్నం 2:45 గంటలకు మంగాపురం తండాలో, సాయంత్రం 4:30 గంటలకు కూసుమంచి మండలం ముత్యాలగూడెంలో జరిగే ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

బైరి నరేష్‌ను అడ్డుకున్న అయ్యప్పలు..

-భక్తులపైకి దూసుకెళ్లిన వాహనం

టీ మీడియా, జనవరి 1,ఏటూరునాగారం:

అయ్యప్ప భక్తులు, బైరి నరేష్ మధ్య మళ్లీ గొడవ రాజుకుంది. దీంతో ములుగు జిల్లా ఏటూరునాగారంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గతంలో అయ్యప్ప పుట్టుకను ప్రశ్నించిన బైరి నరేష్.. ములుగు జిల్లా ఏటూరు నాగారంలో నాస్తిక సంఘం ఆధ్వర్యంలో జరిగే ఓ కార్యక్రమానికి హాజరయ్యాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న అయ్యప్ప భక్తులు నాస్తికుడు నరేష్ ను అడ్డుకున్నారు. నరేష్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో నరేష్ వాహనం.. నరసింహారావు అనే భక్తుడిపైకి దూసుకెళ్లింది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించారు. నరేష్ వాహనం ఢీకొనడంతో ఆగ్రహించిన అయ్యప్పభక్తులు..జాతీయ రహదారిపై నిరసనకు దిగారు. బైరి నరేష్‌ను అరెస్ట్ చెయ్యాలని అయ్యప్పభక్తులు డిమాండ్ చేస్తున్నారు.ఇదిలాఉంటే.. ఏటూరు నాగారం ఘటన నుంచి వెళ్తుండగా.. బైరి నరేష్ వాహనానికి ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నరేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఏటూరునాగారంలో అయ్యప్ప భక్తుడి పై వాహనం దూసుకెళ్లిన అనంతరం.. వెనుదిరిగి వస్తుండగా.. నరేష్ వాహనం ప్రమాదానికి గురైంది. కమలాపూర్ సమీపంలో అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టును బైరి నరేష్ వాహనం ఢీకొట్టింది. ఈ క్రమంలో సకాలంలో ఎయిర్ బెలూన్లు ఓపెన్ అవడంతో స్వల్ప గాయాలతో నరేష్ బయటపడ్డాడు.

మాజీ ఎమ్మెల్యే కందాలపై భూకబ్జా కేసు

-పోలీసులకు ఫిర్యాదు చేసిన షేక్ పేట తహసీల్దార్

- నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు

టీ మీడియా, జనవరి 1,పాలేరు :

మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కందాల ఉపేందర్ రెడ్డిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. బంజారాహిల్స్ లోని విలువైన భూమిని ఆయన కబ్జా చేశారని ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు పెట్టారు. షేక్ పేట తహసీల్దార్ అనితారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.3లోని సర్వే నెంబర్ 8 లో 2.25 ఎకరాల ల్యాండ్ ఉంది. ఇందులో చాలా భాగం షౌకత్ నగర్ బస్తీగా ఏర్పడగా 2,185 చ.మీ. (ప్లాట్ నెంబర్ 8-సి) ప్రభుత్వ స్థలం ఖాళీగా ఉంది. ఇదే సర్వే నెంబర్ లో (8-డి) షౌకతున్నీసా పేరుతో ఉన్న భూమిని ఉపేందర్ రెడ్డి గతంలోనే కొనుగోలు చేశారు.దీంతోపాటు పక్కనే ఖాళీగా ఉన్న 2,185 చ.మీ. స్థలం కూడా తనదేనని ఆయన వాదిస్తున్నారు. ఈ భూమిని ఆక్రమించుకోవడానికి గతంలో ఒకసారి ఉపేందర్ రెడ్డి ప్రయత్నించగా.. తహసీల్దార్ అడ్డుకున్నారు. ప్రభుత్వ అధీనంలోకి తీసుకుని ల్యాండ్ బ్యాంక్ లోకి చేర్చారు. దీనిపై ఉపేందర్ రెడ్డికి చెందిన 'దీప్తి అవెన్యూ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ కోర్టును ఆశ్రయించగా.. యథాతథస్థితిని కొనసాగించాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.అయితే, ఉపేందర్ రెడ్డి ఈ భూమిని కబ్జా చేసి షెడ్లు నిర్మించి, వైన్ షాపు నిర్వహిస్తున్నారు. శనివారం ఈ స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్ అనితారెడ్డి అక్కడి నిర్మాణాలు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బంజారాహిల్స్ పోలీసుల సహకారంతో శనివారం రాత్రి అక్కడికి చేరుకొని అక్రమ నిర్మాణాలన్నింటినీ సీజ్ చేశారు. భూకబ్జాపై అనితారెడ్డి ఫిర్యాదు చేయగా.. ఉపేందర్‌రెడ్డి తదితరులపై ఐపీసీ సెక్షన్లు 447, 427, 467, 468, 471బీ సెక్షన్ 3 ఆఫ్ పీడీపీపీ చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆంజనేయ స్వామికి మొక్కు చెల్లించిన పుల్లూరు జైపాల్ రెడ్డి

టీ మీడియా, జనవరి 1, వనపర్తి బ్యూరో : వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గెలుపు కోసం చింతకుంట ఆంజనేయ స్వామి దగ్గర మొక్కిన మొక్కును నేడు మన గ్రామ నాయకులు జైపాల్ రెడ్డి గారు 101టెంకాయలతో మొక్కు తీర్చుకోవడం జరిగింది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేరు మీద అర్చన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి, సుధాకర్ గౌడ్ వడ్డే ,హనుమంతు,ముష్టి వెంకటన్న,రామకృష్ణ,పెబ్బేరు మండల ఎస్సి సెల్ అధ్యక్షులు గంధం. బాలచందర్,ఉప్పరి శేఖర్,దేవమ్మ,ఎల్లమ్మ,గంధం సాయిప్రసాద్,గ్రామ యూత్ అధ్యక్షుడు రాజేష్,పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న

- వనపర్తి ఎమ్మెల్యే దంపతులు

టీ మీడియా, జనవరి1, వనపర్తి బ్యూరో :
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కొత్త సంవత్సరం మొదటి రోజున వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, తూడి శారదా రెడ్డి దంపతులిద్దరూ సోమవారం ఉదయం శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. వనపర్తి నియోజకవర్గం ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

గడపగడపకు అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్ట అక్షింతలు పంపిణీ

టీ మీడియా, జనవరి 1 చింతూరు :

అయోధ్యలో రామాలయ నిర్మాణానికి ప్రాణ ప్రతిష్ట చేసిన అక్షింతలు చతిస్గడ్ రాష్ట్రం కుంట గ్రామానికి చేరుకున్నాయి. ఈ అక్షింతలను, శ్రీరాముని ఫోటోలను, కరపత్రాలను రామభక్తులు కుంట నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు సోమవారం నుండి ఈనెల 15వ తేదీ వరకు పంపిణీ చేస్తున్నారు. సోమవారం రామభక్తులు భజనలు చేసుకుంటూ కుంట పాతబస్తీలో ప్రతి గడపగడపకు ఈ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ మాణికేశ్వర్ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు సుభోదన్ రావు, ఎస్.రాజు (శ్రీనివాస్ రావు(గుడి పురోహితులు) గోపాల్ నాయుడు(గురూజీ), విజయ్ నాయుడు (ట్రస్ట్ అధ్యక్షులు) ఆర్ ఎస్ ఎస్ సభ్యులు ఐ వీరభద్ర రావు, మహేష్ పాశ్వాన్,నవీన్ గొంది, మహేష్, కే శ్రీను, ఏ. శ్రీనివాస్ రావు, గొలు, మనికంట, అమితేష్, యువరాజ్ ఆనూ దుబెయ్, భజన్ మండలి భక్త బృందం పాల్గొన్నారు.

ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

టీ మీడియా, జనవరి 1,ఖమ్మం:
తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం పట్టణ కమిటీ లు ముద్రించిన 2024 సంవత్సరం క్యాలెండర్ ను ఖమ్మం పట్టణంలో

టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

టీ మీడియా, జనవరి 1, ములుగు బ్యూరో :
ములుగు జిల్లా వెంకటాపురంమండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐ జే యు యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను పాత్రికేయ మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పలుస రమేష్ దాసరి నారాయణరావు మీడియా మిత్రులకు కేక్ కట్ చేసి పాత్రికేయ మిత్రులకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ములుగు జిల్లా జాయింట్ సెక్రెటరీ గోగుల మూడి హరికృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు దోమల సాయి పవన్ సన్నీ మండల నాయకులు ఎన్నమల్ల వంశీ, లక్ మల్ల మోహన్,పోలోజు ప్రసాద్,వంకాయల వెంకటేశ్వర్లు, పల్నాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి రాఘవ రెడ్డికి నివాళి

టీ మీడియా, జనవరి 1,కల్లూరు :
లి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తండ్రి పొంగులేటి రాఘవ రెడ్డి ఆరో సంవత్సరీకాన్ని స్వగ్రామం కల్లూరు మండలం నారాయణపురంలో సోమవారం నిర్వహించారు. ఆయన జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సమాధి వద్ద కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి, ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులతో పాటు రాఘవరెడ్డి సతీమణి స్వరాజ్యం, ఇతర కుటుంబ సభ్యులు సమాధి వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం అతిథులతో కలిసి భోజనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, మువ్వా విజయబాబు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

టీ మీడియా, జనవరి 1, ములుగు బ్యూరో :
ములుగు జిల్లావెంకటాపురం మండలంలోని వెంగళరావుపేటలో సెయింట్ ఫిలిప్ లూథరన్ చర్చి లో దైవజనులు రెవ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాయం రమణ పాల్గొని వారి చేతుల మీదుగా కేకు కట్ చేయడం జరిగింది వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో అన్ని శుభాలు కలగాలని నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆనందంగా గడుపుకోవాలని అందరికి శుభాలు తెలియజేశారు. దైవజనులు రెవ రాజేష్ ఖన్నా స్వప్న కుసిని దైవ సందేశాన్ని ప్రజలందరికీ తెలియజేస్తూ పాత సంవత్సరానికి వీడుకోళ్ల పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు అందరికీ ఆత్మీయ వందనాలు తెలుపుతూ అదివారం సాయంత్రం నుండి సోమవారం తెల్లవారు జాము వరకు మందిరంలో ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దైవజనులు రెవ రాజేష్ ఖన్నా స్వప్న కుసిని, జడ్పిటిసి పాయం రమణ గ్రామ పెద్దలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి

టి మీడియా, జనవరి 1, మేళ్ళ చెరువు :
మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామంలో వివిధ ప్రాంతాల నందు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమాలలో పాల్గొని గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను మేళ్లచెరువు ఎంపిపి కొట్టే పద్మ సైదేశ్వర రావు తెలియజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ఈ నూతన సంవత్సరం లో ప్రజలంతా సంతోషముతో ఉండాలని, ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లిరంగిశెట్టి సైదయ్య , రంగిశెట్టి వెంకయ్య , యువ నాయకులు కొట్టే మాధవరావు, వార్డు మెంబర్ శివంగుల రామ నరసయ్య , ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలోని లలితా పబ్లిక్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతలోనే ఉన్నతంగా చదువుకోవాలని, ఏ పనినైనా ఒక ప్రణాళిక బద్ధంగా చేయాలని, గడిచిన సంవత్సరంలో ఉన్న చేదు జ్ఞాపకాలను వదిలేసి, మీరు సాధించిన విజయను గుర్తు చేసుకుంటూ సంతోషపడాలని, మనం చేసిన తప్పులను తెలుసుకొని మళ్లీ ఆ తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని, ఆయన అన్నారు, ఉపాధ్యాయులు కూడా, తమ అనుభవాలను విద్యార్థులకు తెలియజేస్తూ, సమయపాలన పాటించాలని, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలు తెలుసుకుని వాటిని విద్యార్థులకు తెలియపరచాలి, ఉపాధ్యాయుడు ఎప్పుడూ నిరంతర విద్యార్థిగా ఉండాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల పోషకులకు, పాఠశాల సిబ్బందికి, నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి, కేక్ కట్ చేసి, ఆనందాల మధ్య మిఠాయి పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్, లలిత, దుర్గా, శివ లీల, సుజాత, పాఠశాల సిబ్బంది జ్యోతి, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

టి మీడియా, జనవరి 1, హుజూర్ నగర్ :
నూతన సంవత్సర వేడుకలు హుజూర్ నగర్ ఎమ్మెల్యే, మంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ని కలిసి శాలువాలతో సన్మానించి పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలను టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, సమ్మెట సుబ్బరాజు, మన్సూర్ అలీ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు,అభిమానులు, కార్యకర్తలు లినాకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని, ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో,సుఖ సంతోషాలతో గడవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న.. "ప్రజాపాలన" కార్యక్రమం విజయవంతంలో భాగంగా ప్రతీ నాయకుడు, కార్యకర్త.. గ్రామాల్లో, వృద్ధులకు, నిరక్షరాస్యులకు అండగా ఉంటూ "అభయహస్తాన్ని" విజయవంతం చేయాలని, పదేళ్లుగా ధ్వంసమైన తెలంగాణను పునర్నిర్మాణం చేసుకునేందుకు కలిసికట్టుగా పనిచేద్దాం.అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు హుజూర్నగర్ మున్సిపాలిటీ చైర్మన్ గెల్లి అర్చన రవి,ఫ్లోర్ లీడర్ కప్పాల శ్రవణ్ కుమార్, వార్డు కౌన్సిలర్స్ ఎరగని గురవయ్య,ఎడవెల్లి వీరబాబు,కారంగుల వెంకటేశ్వర్లు,మేళ్లచెరువు మొక్కంటి,రాజా నాయక్, సంపత్ రెడ్డి,ఐల వెంకన్న గౌడ్,సతీష్,పోతుల జ్ఞానయ్య ఎడ్ల విజయ్,భాస్కర్ రవి,ముషం సత్యనారాయణ, కస్తాల సైదులు,బొడ్డు గోవిందరావు,రాము, అబ్దుల్ సోహెల్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉత్తమ్ పద్మావతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

- పోలీస్ అధికారులు

టి మీడియా, జనవరి 1, హుజూర్ నగర్:
కోదాడ శాసన సభ్యురాలు తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి నూతన సంవత్సర సందర్భంగా హుజూర్నగర్ నివాసానికి వచ్చినందున హుజూర్నగర్ నియోజకవర్గ పోలీస్ డిపార్ట్మెంట్ ఉత్తం పద్మావతి రెడ్డిచే కేక్ కట్ చేపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు..

దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

టి మీడియా, జనవరి 1,మధిర:
2024 నూతన సంవత్సరం సందర్భంగా అందరూ బాగుండాలని అందులో మనం ఉండాలంటూ మృత్యుంజయ స్వామి దేవాలయం లోదాతలు పబ్బతి రమేష్లిలిఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ అన్నదాన కార్యక్రమానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగా హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరైన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాద్, కాశీరావు, తదితరులు పాల్గొన్నారు.

నుమాయిష్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

టీ మీడియా, జనవరి 1,హైదరాబాద్
నాంపల్లిలో నుమాయిష్ సందడి మొదలైంది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న 83వ నుమాయిష్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు.. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 15 వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ కొనసాగనుంది. ప్రజలను ఎగ్జిబిషన్‌కు అనుమతిస్తారు. సాధారణ రోజుల్లో సాయంత్రం 4 నుంచి రాత్రి పదిన్నర వరకు.. వీకెండ్స్‌లో రాత్రి 11 వరకు సందర్శనకు అనుమతి ఉంటుంది. ఈ ఎగ్జిబిషన్‌కి ఎంట్రీ ఫీజు 40 రూపాయిలుగా నిర్ణయించారు. ఈ ఏడాది ఎగ్జిబిషన్ లో దేశ నలుమూలల నుంచి 2400 స్టాళ్లను ఏర్పాటు చేశారు . సొసైటీకి అభినందనలు : సీఎం రేవంత్ రెడ్డి
హైదరాబాద్ అంటే చార్మినార్, ట్యాంక్ బండ్ గుర్తుకు వస్తాయని, ఆ తర్వాత గుర్తు వచ్చేది నుమాయిష్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నుమాయిష్‌ను సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ప్రతీ ఏటా నుమాయిష్ ప్రాధాన్యత తగ్గకుండా నిర్వహిస్తున్న సొసైటీకి అభినందనలు తెలిపారు. కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం తరపు నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్న విద్యా సంస్థలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు గుర్తింపు తెచ్చేందుకు, నుమాయిష్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు అండగా ఉంటామన్నారు. మీ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది అని రేవంత్ పేర్కొన్నారు.

జైల్లో ఉన్న ఆ ఐదుగురు నా హీరోలే: కేజ్రీవాల్

టి మీడియా, జనవరి, 1,ఢిల్లీ:ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రజా సంక్షేమమే ముఖ్యమని, ఇదే లక్ష్యంతో రాజకీయాలు చేస్తోందని ఆ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అన్నారు. ప్రజలకు మంచి చేసేందుకు తాము ఎంచుకున్న మార్గం కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటామని, జైలుకు వెళ్లేందుకైనా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మద్యం కుంభకోణం ఆరోపణలతో ఐదుగురు ఆప్ నేతలు జైల్లో ఉన్నందుకు చాలా గర్విస్తున్నానని చెప్పారు. పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో నేతలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. జైల్లో ఉన్న తమ ఐదుగురు నాయకులూ తన హీరోలే అని కేజ్రీవాల్ చెప్పారు. ఇతర పార్టీలు పట్టించుకోని విషయాలను పట్టించుకున్నందుకే ఆప్ ఎదిగిందని అన్నారు. పిల్లలకు మంచి చదువులు చెప్పాలని, పేదలకు ఉచితంగా వైద్యం అందించాలని మాట్లాడితే జైలుకు పంపిస్తారా? అని ప్రశ్నించారు. మరోవైపు ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఈ నెల 3న విచారణకు హాజరు కావాలని కేజ్రీవాల్ కు ఈడీ సమన్లు పంపించింది. గతంలో కూడా రెండు సార్లు ఈడీ సమన్లు పంపించింది. అయితే, ఆయన విచారణకు హాజరుకాలేదు.

మహేంద్ర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

టీ మీడియా, జనవరి 1, జన్నారం:
మండలంలోని కామన్ పెల్లి, దేవుని గూడం గ్రామాలలోని మహేంద్రలు (మేదరులు) కలిసి సోమవారం రోజున మహేంద్ర సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఒడి పెల్లి లచ్చన్న, ప్రధాన కార్యదర్శి పుట్టా నర్సింగం ,కోశాధికారిగా కోడి జుట్టు రాజన్న, ఉపాధ్యక్షులుగా నీలా నర్సింగం లను మహేంద్ర బంధువుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకొని సత్కరించారు. ఈ సందర్భంగా వారందరూ మాట్లాడుతూ మాపై నమ్మకం నుంచి మమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ బంధువులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడు సంఘానికి రుణపడి ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో మహేంద్ర కులస్తులు పాల్గొన్నారు.

జపాన్‌లో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ

టి మీడియా, జనవరి, 1,ఢిల్లీ::
జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఇషికావా రాష్ట్రంలో సోమవారం ఉదయం భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 7.4గా నమోదైనట్లు జపాన్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భారీ భూప్రకంపనల ధాటికి జపాన్ రాధాని టోక్యో, కాంటో ప్రాంతాల్లోనూ భూమి కంపించినట్లు జపాన్ టైమ్స్ వెల్లడించింది. అయితే, ఈ భూప్రకంపనల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు. మరోవైపు భారీ భూకంపం నేపథ్యంలో జపాన్ ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. 5 మీటర్ల ఎత్తులో అలలు ఎగసిపడే అవకాశం ఉందని.. ముందు జాగ్రత్తగా ప్రజలు వెంటనే తీర ప్రాంతాలను వదిలి వెళ్లాలని ఆదేశించింది.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానించిన మీడియా మిత్రులు

టీ మీడియా, జనవరి 1, చిన్నంబావి:
చిన్నంబావి మండల ప్రెస్ క్లబ్ ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ ను మండల మీడియా మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మండలం లోని మీడియా మిత్రులకు ఎలాంటి సమస్యలు వచ్చిన ప్రెస్ క్లబ్ తరుపున అండగా ఉంటానని అన్నారు.సన్మానించిన మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సూర్య పత్రిక రిపోర్టర్ శ్రీకాంత్, ప్రజాపక్షం రిపోర్టర్ అశోక్ గౌడ్, జనం సాక్షి రిపోర్టర్ కిరణ్ కుమార్, టీ మీడియా రిపోర్టర్ కరుణాకర్, ప్రజా గొంతుక రిపోర్టర్ రమేష్, లు పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలపై ఐక్యవేదిక పోరాడుతుంది

- ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్

టీ మీడియా, జనవరి 1, వనపర్తి బ్యూరో :
వనపర్తి జిల్లా పట్టణ ప్రజలకు పత్రికా, మీడియా మిత్రులకు, ప్రజాప్రతినిధులకు, అన్ని రాజకీయ పార్టీలకు మాజీ కౌన్సిలర్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వనపర్తి ప్రజా గొంతుక ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజల కష్ట సుఖాలకు స్పందించి ప్రజల తరపున ఒకడు ఉన్నాడని ప్రజలే గుర్తించిన ఐక్యవేదిక . ఈ ప్రజా గొంతుక ఆగి పోకూడదు ప్రజల్లోనే ఉండాలని కోరుకుంటున్నా మేధావులకు, విద్యావంతులకు ముఖ్యంగా సోషల్ మీడియా వార్తాపత్రికలో ఫాలో అవుతున్న మహిళా మణులకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తూ తప్పకుండా ఐక్యవేదిక ప్రజల మధ్యనే ఉంటుందని నూతన సభ్యులతో జీవం పోసుకుని ఇంతకు ముందు ఉన్న దానికంటే రెట్టింపుగా మీకై పనిచేస్తుందని రాబోవు రోజులలో ఎవరైనా ఎలాంటి బలవంతులైన ప్రజలపై అజమాయిషీ చెలాయిస్తే ఐక్యవేదిక వారి పని పడుతుందని తెలియజేశారు.
గత ప్రభుత్వం పోయింది, ఇప్పుడు నూతన ప్రభుత్వం వచ్చింది కానీ ఇప్పుడు ఎవరైనా ప్రజలకు అధికారులకు లాలూచితో మధ్యవర్తిత్వం వహించి అవినీతి అక్రమాలకు పాల్పడితే వారిపై అఖిల పక్ష ఐక్యవేదిక పోరాడుతుందని తెలియజేస్తూ మరొకసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోవు సంక్రాంతి పండగ తర్వాతనే అఖిలపక్ష ఐక్యవేదిక ముందుకు వస్తుందని తెలియజేశారు.

విద్యుత్ సంస్థలకు 3 అవార్డులు.. సిఎం అభినందనలు

టీ మీడియా, జనవరి 1,అమరావతి బ్యూరో : ఫాల్కన్ మీడియా అండ్ ఎనర్షియా ఫౌండేషన్ నిర్వహించిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల్లో రాష్ట్ర విద్యుత్ సంస్థలు మూడు అవార్డులు సాధించాయి. సాధించిన అవార్డులతో విద్యుత్‌శాఖ అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సోమవారం కలిశారు. ఈ అవార్డుల గురించి ముఖ్యమంత్రికి ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ వివరించారు. క్లీన్, గ్రీన్ పునరుత్పాదక శక్తి ద్వారా స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను ప్రోత్సహించడం, పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు, విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాలు కలిగి ఉన్నందుకు ఈ అవార్డులు వచ్చాయని తెలిపారు. విద్యుత్, మౌలిక సదుపాయాలు కలిగి ఉండటంలో ట్రాన్స్‌కోకు అవార్డు లభించిందన్నారు. పునరుత్పాదక విద్యుత్‌లో దేశంలో టాప్ నోడల్ ఏజెన్సీగా ఉన్నందుకు, అదే విధంగా పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను ప్రచారం చేయడంలో ఎపి నెడ్‌క్యాప్ ఉత్తమంగా ఉన్నందుకు అవార్డు పొందిందని తెలిపారు. ఈ అవార్డులు సాధించినందుకు అధికారులను అభినందించారు. రాష్ట్ర విద్యుత్ రంగాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలపాలని జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్ బాబు, ట్రాన్స్‌కో జెఎమ్‌డి బి మల్లారెడ్డి, గ్రిడ్ డైరెక్టర్ ఎకెవి భాస్కర్, ఇంధనశాఖ జాయింట్ సెక్రటరీ బివివిపి కుమార్ రెడ్డి, నెడ్‌క్యాప్ ఎమ్‌డి రమణా రెడ్డి పాల్గొన్నారు.

'ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు

కిటీకి నుంచి పోప్ సాంప్రదాయ ఆశీర్వాదం ఇచ్చారు. బాధించబడుతున్న ఉక్రెయిన్, పాలస్తీనా, ఇజ్రాయిల్, సూడాన్ ప్రజలతోపాటు ఇతర ప్రాంతాల ప్రజల కోసం పోప్ ఫ్రాన్సిస్ ప్రార్థనలు చేశారు. 'యుద్ధంలో ఎన్నో మానవ జీవితాలు ఛిద్రమయ్యాయి. ఎంతోమంది మరణించారు. ఎన్నో బాధలు, ఎంతో పేదరికాన్ని బాధితులు అనుభవిస్తున్నారు' అని పోప్ తెలిపారు.న్యూయార్క్ నగరంలో టైమ్స్ స్క్వేర్ వద్ద వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు బెదిరింపులు రావడంతో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. డ్రోన్లతోనూ నిఘా పెట్టారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో నూతన వేడుకలకు భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. 2024లో పారిస్‌లో ఒలింపిక్స్ జరుగుతుండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

విద్యార్థులు గొప్ప కలలు కనీ వాటిని సహకారం చేసుకోవాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

టీ మీడియా, జనవరి 1, వనపర్తి బ్యూరో :
వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ వనపర్తి జిల్లా కేంద్రంలో చిల్డ్రన్స్ హోమ్ గిరిజన సంక్షేమ పాఠశాలలో కొత్త సంవత్సరం వేడుకలను విద్యార్థులతో జరుపుకున్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ జీవితంలో గొప్ప కలలు కనాలని. వాటిని సహకారం చేసుకొని తమ కంటూ ప్రత్యేక గుర్తింపు పొందాలని ప్రోత్సహించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల సహకారం చేయాలని అందుకు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, వనపర్తి జిల్లామహిళా శిశు సంక్షేమ అధికారి, వనపర్తి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్, వనపర్తి కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి, విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, చిల్డ్రన్ సంస్థ అధికారులు ఉన్నారు.

జార్ఖండ్ లో 'రేషన్ బంద్'

టి మీడియా, జనవరి, 1,జార?ండ్ : ఆల్ ఇండియా ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్స్ ఫెడరేషన్ఇచ్చిన దేశవ్యాప్త నిరవధిక 'రేషన్ బంద్' లో భాగంగా జార?ండ్‌కు చెందిన 25,000 మందికి పైగా దుకాణ డీలర్లు పాల్గొన్నారు. డీలర్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్ మాట్లాడుతూ "ఇది దీర్ఘకాలం కొనసాగితే జాతీయ మరియు రాష్ట్ర ఆహార భద్రతా పథకాల కింద కవర్ చేయబడిన జార?ండ్‌లో 65 లక్షల మందికి పైగా లబ్ధిదారులపై సమ్మె ప్రభావం చూపవచ్చు" అని తెలిపారు. డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్‌పిఎస్‌డిఎ) జార?ండ్ యూనిట్ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుండు పిటిఐతో మాట్లాడుతూ డీలర్లకు కనీస నెలవారీ ఆదాయ హామీని అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా 'రేషన్ బంద్'కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. డీలర్లకు కనీస నెలవారీ ఆదాయం రూ.50,000 హామీ ఇవ్వడం, ప్రపంచ ఆహార కార్యక్రమం యొక్క సిఫార్సులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కమీషన్‌ను కిలోకు రూ.1 నుండి 3 కి పెంచాలని మరియు డీలర్ మరణిస్తే కారుణ్య ప్రాతిపదికన కుటుంబ సభ్యునికి దుకాణం అందించాలని డిమాండ్ చేశారు. వీటిపై జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ డీలర్ల కమీషన్‌ను పెంచాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు

తెలంగాణలో చలి తీవ్రత

టి మీడియా, జనవరి 1,హైదరాబాద్
: తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. గత పది రోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పది డిగ్రీల కంటే దిగువకు పడిపోయాయి. ఉత్తర, ఈశాన్య దిశల నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. చలితో పాటు విపరీతమైన పొగ, మంచు కమ్ముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నేడు, రేపు రాష్ట్రంలో చలిగాలులు విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తెలంగాణలో నేడు, రేపు ఏడు జిల్లాల్లో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. హైదరాబాద్‌తోపాటు ఏజెన్సీ జిల్లాలైన ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో 11 నుంచి 15 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. గత శనివారం రాత్రి రంగారెడ్డి జిల్లా తాళ్లపల్లిలో రాష్ట్రంలోనే అత్యల్పంగా 10.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. పలు జిల్లాల్లో 15 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా సోనాల్‌లో 10.7, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సి